కర్నూలు | నంద్యాల
వార్త
8 ఫిబ్రవరి , 2024 గురువారం పేజీలు 4

## మహాశివరాత్రి ఏర్పాట్లపై ఈఓ క్షేత్రస్థాయి పరిశీలన..



**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి07, ప్రభాతవార్త:**
శ్రీశైలక్షేత్రంలో మార్చి 1నుండి 11 వరకు జరుగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకోని ఉత్సవాలకు సంబందించిన విస్తృత ఏర్పాట్లను ఆయా విభాగాల అదికారులతో కలసి శ్రీశైలందేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు క్షేత్రస్థాయిలో బుదువారంనాడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లడుతూ పుష్కరిణీ వద్ద తగినంత స్థాయిలో విద్యుదిపాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. అదే విదంగా డార్మింటరిలో భక్తులకు వసతి ఏర్పాట్లు అన్ని సజావుగా ఉండేలా చేయాలని అన్నారు. శౌచలయాలకు నిరంతరం నీటి సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచీనీటి సరఫరా చేయాలని పేర్కన్నారు. చలువ పందిళ్ల వద్ద కూడా మంచినీటిని అందుబాటులో ఉంచాలని చెప్పారు. పార్కింగ్ ప్రాంతాల్లో తగినంత విద్దిదీకరణ ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ పర్యటనలో పలుచోట్ల గల జలప్రసాద ఆర్.ఓ ప్లాంట్లను కూడా పరిశీలించడం జరిగింది. మహాశివరాత్రి ఏర్పాట్లపై అదికారులు అప్రమత్తంగా ఉండి సకాలంలో పనులను పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ లు వి. రామకృష్ణ, జి. మురళీధర్ రెడ్డి, ఏఈఓ మల్లికార్జునరెడ్డి, ప్రజాసంబందాల అధికారి టి. శ్రీనివాసరావు, పర్యవేక్షకులు అయ్యన్న, ఉద్యానవనశాఖ అదికారి లోకేష్, పలువురు సహయ ఇంజనీర్లు, తదితరులు పాల్గోన్నారు.

## హనుమాపురం వద్ద ఘోర రోడ్డుప్రమాదం

**- తల్లీకూతుళ్లపై దూసుకెళ్ళిన కారు**
**- పొలానికి వెళుతూ మృత్యు ఒడిలోకి**



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని హనుమాపురం గ్రామ సమీపంలో నలంద కాలేజీ దగ్గర బుధవారం ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. గ్రామానికి చెందిన జయలక్ష్మి(37), అక్షర(6) అనే తల్లీకూతుళ్ళు రోడ్డుపై పొలానికి వెళుతుండగా ఆదోని నుండి ఎమ్మిగనూరు వైపు అతివేగంతో వస్తున్న కారు అదుపుతప్పి తలీకూతుళ్ళపై దూసుకురావడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న హనుమాపరం గ్రామస్తులు భారీసంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గంటము oదు గ్రామంలో అందరినీ పలకరించి వెళ్లిన తల్లీకూతుళ్ళు కారు ప్రమాదంలో మృత్యు ఒడిలోకి వెళ్ళడంతో అక్కడికకి వచ్చిన గ్రామస్తులు, బంధువుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించింది. మృతదేహాలను ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించారు. ఈ రోడ్డుపై ఎన్ని ప్రమాదాలు జరిగినా అధికారులకు, పాలకులకు పట్టడం లేదని హైవేపై స్పీడు బ్రేకర్లు వేయించాలని పలుమార్లు మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రతిరోజు భయంతో బ్రతకాలి స్న పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు వాపోయారు. సంఘటనా స్థలానికి పెద్దకడబూరు పోలీసులు చేరుకొని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# టీడీపీ డోన్ కోట.. కోట్లకే.. నా..!?

- జిల్లా రాజకీయాల్లో ఉత్కంఠ రేపుతున్న డోన్ టీడీపీ అభ్యర్థి ప్రకటనెప్పుడో
- రోజు రోజుకు టీడీపీ శ్రేణుల్లో పెరుగుతున్న టెన్షన్ ..!

**రాష్టంలో ఒక ప్రత్యేక నియోజకవర్గంగా పేరొందిన డోన్ నియోజకవర్గ టీడీపీ కోట కోట్లకే...నా! అన్న చర్చ ఊపందుకోవడంతో టీడీపీ అభ్యర్థి ప్రకటన రోజు రోజుకు ఆ పార్టీ శ్రేణుల్లో టెన్షన్‌ను రేపుతోంది. గత నాలుగు దశాబ్ధాలుగా డోన్ నియోజకవర్గంలో రాజకీయ వర్గాలుగా కొనసాగిన కోట్ల, కెఇ కుటుంబాలు ఇటీవల రాజకీయ పరిణామాలతో నియోజకవర్గానికి దూరమయ్యాయి. సాధారణ ఎన్నికలు సమీపిస్తుండడంతో గత సంవత్సరం సెప్టెంబర్-అక్టోబర్ నుండి మళ్లీ ఆ కుటుంబాలు డోన్ అసెంబ్లీ నుండి టీడీపీ తరుపున బరిలోకి దిగుతాయని చర్చ ఊపందుకుంది. ఈ నేపథ్యంలో డోన్‌ను వీడని నీడలా కోట్ల, కెఇ కుటుంబాలంటూ ప్రభాతవార్త నవంబర్ 2023లో కథనం ప్రచురించింది. అదే నిజం చేస్తూ నేడు దాదాపుగా కోట్ల కుటుంబంలోని మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి పేరు ఖరారైనట్లు కోట్ల వర్గీయులు, కెఇ వర్గీయులు నొక్కి వక్కానిస్తున్నారు. దీనికి తోడు ఎన్నో ఏళ్లుగా తమ రాజకీయ ప్రాబల్యాన్ని చాటుకున్న నియోజకవర్గంలో ఇతర నియోజకవర్గాల నాయకులు పెత్తనం చేలాయించేందుకు ప్రయత్నిస్తున్నారని అది జీర్ణించలేక కెఇ, కోట్ల కుటుంబాలు ఏకతాటిపైకి వచ్చి అధిష్ఠానం వద్ద తమ వర్గాల్లో ఎవరికో ఒకరికి టిక్కెట్ కేటాయిస్తే తప్ప ఇతరులకు ఎవరికి సహకరించేదిలేదని భీష్మించి కూర్చున్నట్లు సమాచారం**



**బేతంచెర్ల, ఫిబ్రవరి7, ప్రభాతవార్త:**
ఈ మేరకే ఇటీవల జిల్లాకు వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డికి డోన్ అసెంబ్లీ నుండి పోటీ చేయమని సూచించినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ మేరకు ఓ పత్రికలోను ఉమ్మడి కర్నూలు జిల్లాలో టీడీపీ అభ ్యర్థులుగా ఖరారైన తొమ్మిది పేర్లల్లో డోన్ నుండి కోట్ల కుటుంబం బరిలో ఉంటుందని రావడంతో ఇప్పటికే ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటన చేసిన మన్నె సుబ్బారెడ్డి వర్గంలో కలకలంరేపింది. కథనం వచ్చిన రోజు సాయంకాలమే సుబ్బారెడ్డికే టిక్కెట్ దక్కిందని ఆయన వర్గీయులు నియోజకవర్గంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకు న్నారు. దీని పై కోట్ల వర్గీయులు మరింత సీరియస్‌గా తీసుకుని కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, కెఇ కుటుంబీకులతో కలిసి చర్చించి ఏకంగా డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అంటూ పెద్ద పెద్ద హోర్డింగ్‌లతో ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో డోన్ టీడీపీ శ్రేణుల్లో వర్గవి బేధాలు బహిర్గతమయ్యాయి. నాయకుల మధ్య ఇలా ఉంటే టీడీపీలోని కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు ఎవరికి టిక్కెట్ అన్నది తేల్చక పోవడంతో రోజు రోజుకు..

• వివరాలు 2లో

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న బీహార్ ఎమ్మెల్యేలు



**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి07, ప్రభాతవార్త**
అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహపుణ్యక్షేత్రంను బుదువారంనాడు బీహార్ ఎమ్మెల్యేలు 22 మంది శ్రీశైలం మల్లన్న క్షేత్రంకు చేరుకున్నారు ఏమ్మేల్యేలు శ్రీస్వామి అమ్మవారి ఉభయ దేవాలయాలను దర్శించు కోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. వేదపండింతులు వేధశీర్వాచనాలు వల్లించగా, అర్చకస్వా ములు తీర్ధప్రసాదాలు అందజేసారు. అనంతరం వారికి ఆలయ ఆధికారులు శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసారు. ఏమ్మేల్యేలతో పాటు తెలం గాణా రాష్ట్రం అచ్చంపేట ఏమ్మేల్య వంశీకృష్ణ ఉన్నారు.

## నిరుద్యోగ యువత కష్టాలకు తెలుగుదేశం గెలేపే పరిష్కారం

**- టీజీ భరత్**

**కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్తః**
నిరుద్యోగులకు ఈప్రభుత ్వంలో కన్నీళ్లే మిగిలాయని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజీ భరత్ అన్నారు. నగరంలోని బిర్లా కాంపౌండ్‌లో ఉన్న ఆశోక స్టడి సెంటర్‌లో నిరుద్యోగులతో ఆయన ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. తమ ప్రభుత్వ హయాంలో రెండుసార్లు డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశామని తెలిపారు. ఐదేళ్లుగా నోటిఫికేషన్ విడుదల యువతీ యువకులు ఎదురుచుసినా ఫలితం దక్కలేదన్నారు. తమ ప్రభుత్వం వస్తే 20 లక్షల ఉద్యోగాలు రాష్టంలో వస్తాయన్నారు. ఇక కర్నూలులో తనను గెలిపిస్తే పరిశ్రమలు తీసుకువచ్చి ఈ జిల్లాను అభివృద్ధి చేస్తానని హామి ఇచ్చారు. ప్రజలకు మేలు చేయడమే తమ లక్ష్యమన్నారు. ఈప్రభుత్వంలో ఇష్టానుసారంగా తీసుకున్న నిర్ణయాలను తాముచ్చిన తరువాత శుద్దిచేస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో స్టడి సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల సమర్ధ నిర్వహణకు ప్రణాళికలు రూపొందించుకోండి : జిల్లా కలెక్టరు



**నంద్యాల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ప్రతినిధిః**
రానున్న ఎన్నికల సమర్ధ నిర్వహణకు పటిష్ట ప్రణాళికలు రూపొందించుకోవాలని జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు 16 కమిటీల నోడల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఛాంబర్‌లో ఎన్నికల సంసిద్ధతపై నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర ్బంగా కలెక్టరు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచి ప్రణాళికలు రూపొందించుకోవాలని నోడల్ అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను, హ్యాండ్‌బుక్‌లను నోడల్ అధికారులు క్షుణ్ణంగా చదివి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఎన్నికల విధులను నిర్వహించాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులను రాండమైజేషన్ పద్ధతితో కేటాయించేందుకు అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మ్యాన్ పవర్ కమిటి నోడల్ అధికారిని కలెక్టరు ఆదేశించారు. ఎన్నికల సంఘం నుంచి వచ్చిన పోలింగ్ మెటీరిల్ సరిచూసుకొని లోటుపాట్లపై నివేదిక తయారుచేసుకొని సిద్దంగా ఉండాలని మెటీరియల్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారిని కలెక్టరు ఆదేశించారు. యువ ఓటర్ల నమోదుకు అన్ని కళాశాలల విద్యాసంస్థల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కొత్త ఓటర్ల నమోదుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పరిశీలన, భద్రత, ట్రాన్స్పోర్ట్ సీలింగ్ తదితర అంశాలపై జాగ్రత్తలు తీసుకోవాలని ఈవిఎం మేనేజ్‌మెంటు నోడల్ అధికారికి సూచించారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఖర్చు వివరాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పర్యవేక్షించాలని మానిటరింగ్ కమిటీ నోడల్ అధికారులను కలెక్టరు ఆదేశించారు. లా అండ్ అర్డర్, బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్, మీడియా మేనేజ్‌మెంట్ కంప్లైంట్ రెడ్రస్సల్ కమిటీలకు కేటాయించిన పనులు బాధ్యతగా నిర్వహించాలన్నారు. అనంతరం స్పెషల్ డిప్యూటి కలెక్టరు కామేశ్వర్‌రావు అన్ని రకాల కమిటీలు చేయాల్సిన పనులు, చేయకూడని పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు.



## ఈ .. సారి కోడుమూరు గడ్డపై..
# పసుపు జెండా ... పాగా ..!

**- నేతలందరినీ .. ఒకే తాటిపైకీ...!!**
**- చంద్రన్న వ్యూహంతో .. నాలుగు దశాబ్దాల కలకు సాకారం**

**కోడుమూరు, ఫిబ్రవరి 7 , ప్రభాతవార్త ః**
నాలుగు దశాబ్దాల కలను వచ్చే ఎన్నికలల్లో ఆరు .. నూరు అయినా ... నూరు ఆరైనా .... కోడుమూరు అసెంబ్లీ గడ్డపై పచ్చజెండాను ఎగుర వేస్తానని గత ఏడాది కోడుమూరులో పర్యటించిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శపథం చేసిన విషయం తెలిసిందే. ఈ శపథంలో భాగంగానే కోడుమూరులో పచ్చజండా పాగా వేయాలంటే ముందుగా ఈ నియోజకవర్గంలో టీడీపీలో ఉన్న కీలకమైన నేతలందరినీ ఒకే తాటిపైకి తెస్తే తప్పా ఇక్కడ పసుపు జెండాను ఎగురవేయలేమనే ఆలోచనకు టీడీపీ అధినేతలు వచ్చినట్లు తెలుస్తోంది. అంతే గాక వైస్సార్ కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉన్న నేతలను కూడా కలుపుకోనేందుకు కూడా ఆ దిశగా పావులు కదుపుతున్నట్లు పన్నుతున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో అభ్యర్థులను ఎంపిక చేయడం కంటే ముందు నేతలను ఏకం చేసే ఆలోచనకు వచ్చినట్లు సమాచారం. ఇలాంటి ఆలోచనలు చేయకపోవడం వల్లే కోడుమూరు అసెంబ్లీ స్థానంకు జరిగే ఎన్నికల్లో ప్రతి సారి ప్రత్యర్ధి రాజకీయ పార్టీలు గెలుస్తున్నాయన్న ఆలోచనకు వచ్చారని తెలుస్తోంది. ఈ తరహ రాజకీయ వ్యూహాలకు పదును పెట్టిన టీడీపీ అధినేతలైన చంద్రబాబు నాయుడు, యువగళం నేత నారా లోకేష్‌బాబులు వచ్చే ఎన్నికల్లో కోడుమూరులో టీడీపీ పార్టీ గెలుపు సాధ్యమవుతుందనే ఆలోచనకు నియోజకవర్గంలోని టీడీపీ శ్రేణులు వచ్చినట్లు తెలుస్తోంది.
నియోజకవర్గ టీడీపీ నేతల అభిప్రాయంతోనే అభ్యర్థుల ఎంపిక ః కోడుమూరు నియోజకవర్గంలో టీడీపీలో ఉన్న కీలకమైన నేతలు సూచించిన మేరకే అభ్యర్థుల నియామకం ఉంటుందని రాష్ట్ర టీడీపీ అధిష్టానం యోచిస్తున్నట్లు తెలిసింది. ప్రతి ఎన్నికల్లో ఓటమి చెందుతున్న టీడీపీ ఈ సారి జరిగే ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రత్యేకించి కోడుమూరు పైనే ప్రత్యేక దృష్టిని సారిస్తున్నారు. బాబు పన్నుతున్నా వ్యూహాలకు వచ్చే ఎన్నికల్లో వైసీపీ పార్టీకి ఎదురు గాలి వీచే అవకాశాలు ఉన్నాయని రాజకీయ పరిశీలకులు వెల్లడిస్తున్న విశ్లేషనలు. ఏది ఎమైన వచ్చే ఎన్నికల్లో కోడుమూరు అసెంబ్లీ స్థానంకు జరిగే ఎన్నికల్లో చంద్రన్న మార్కుతో ఏళ్ల నాటి కల సాకారం చేసుకునే దిశలో టీడీపీ పయనం సాగిస్తోంది.

## రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం సిఎం జగన్‌తోనే సాధ్యం



**హోళగుంద, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**
రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని వైసిపి జిల్లా గౌరవ అధ్యక్షులు, కర్నూలు మేయర్ బివై రామయ్య, ఆలూరు వైసిపి ఇంచార్జ విరుపాక్షి, జేసిఎస్ జిల్లా కన్వినర్ తెర్నేకల్ సురేందర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం హోళగుందలోని వైసిపి కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన అనంతపురంలో జరిగే సిఎం కార్యక్రమానికి ప్రతిఒక్క కార్యకర్త కలిసికట్టుగా రావాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీతో పాటు ఇవ్వని హామీలు కూడా నెరవేర్చి రాష్ట్ర ప్రజల మదిలో సిఎం జగన్ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. దివంగత మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిరుపేద ప్రజల కోసం ఫీజురీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108వంటి పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీని ఢీకొట్టి వైఎస్సార్‌సిపి పార్టీ స్థాపించి ముఖ్యమంత్రిగా గెలిచి తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారన్నారు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్ర ప్రజల కోసం నవరత్నాల ద్వారా అర్హులైన ప్రతిఒక్కరికి ఇంటివద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. పార్టీలు, కుల, మత, వర్గ విభేధాలు లేకుండ అర్హులై ఉన్న వారందరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సిఎం జగన్‌దేనన్నారు. తెదేపా అదినేత చంద్రబాబు 14ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రాన్ని అధోగతి పట్టించారన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక మతిభ్రమించి నోటికొచ్చింది మాట్లాడుతున్నాడన్నారు. చంద్రబాబుకు ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసేందుకు ధైర్యం లేక జనసేన, బిజెపితో పొత్తు పెట్టుకుంటున్నారన్నారు. ఎన్ని పొత్తులు పెట్టుకున్నా రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి గెలుపును ఎవ్వరూ ఆపలేరన్నారు. అలాగే ఆలూరు గడ్డపై విరుపాక్షిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అలాగే ప్రతి కార్యకర్త పార్టీకి వెన్నముకలాంటివారన్నారు. అందరి కోసం ఆలోచించేవాడు కార్యకర్త కోసం ఆలోచించరా అని అన్నారు. కావున రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ షఫీవుల్లా, ఎంపిపి తనయుడు ఈసా, సర్పంచ్ తనయుడు పంపాపతి, సింగిల్ విండో చైర్మన్ మేలిగిరి మల్లికార్జున, వైస్ ఎంపిపి తనయుడు కెంచప్ప, వైస్ ఎంపిపి భర్త హనుమప్ప, ఉపసర్పంచ్ భర్త దొడ్డబసప్ప, రామకృష్ణ, జెసిఎస్ మండల కన్వినర్ మల్లికార్జున, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ కురువ శేషప్ప, ఎస్‌కె గిరి, రహంతుల్లా, హఫీజ్, ఇమాముల్లా, ఇస్మాయిల్ సాబ్, మఠం మహేష్, ఎల్లార్తి యువనేత దర్గన్న, మౌనేష్, అశోక్, శివన్న, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎడి అనురాధకు కడప డిఈఓగా పదోన్నతి
### - కర్నూలు డిఈఓగా కె సామేల్





**నంద్యాల విద్య, ఫిబ్రవరి 7, ప్రభాతవార్తః**
రాష్టంలో విద్యాశాఖలో పనిచేస్తున్న పలువురిని అసిస్టెంట్ డైరెక్టర్లను ఉన్నత విద్యామండలిలో పనిచేసే అధ్యాపకులు, సీనియర్ లెక్చరర్‌లను పదోన్నతలపై జిల్లా విద్యాశాఖాధికారులుగా నియమిస్తు ప్రభుత్వ ఉత్తర్వులు జీఓ నం. 46ను విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ జారిచేశారు. ఈమేరకు 1996 ఏపీ సబార్డినేట్ సర్వీసు రూల్స్ ప్రకారం ఇవి అమలులోకి వస్తాయని జిల్లా విద్యాశాఖాధికారులుగా పదోన్నతులు కల్పించారు. నంద్యాల జిల్లాలోని విద్యాశాఖ కార్యాలయంలో ఎడిగా పనిచేస్తున్న ఎం అనురాధను కడప జిల్లా డిఈఓగా పదోన్నతి కల్పించారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాకు పివిజె రామారావు, ప్రకాశం జిల్లాకు సుభద్ర, చిత్తూరు జిల్లాకు దేవరాజు, అనంతపురం జిల్లాకు వరలక్ష్మీ, శ్రీకాకుళం జిల్లాకు వెంకటేశ్వర్‌రావు, విజయనగరం జిల్లాకు ప్రేమ్‌కుమార్, పార్వతీపురం మన్నెం జిల్లాకు పగడాలమ్మ, వెస్ట్‌గోదావరి భీమవరం హెడ్‌క్వార్టర్‌కు ఆర్ వెంకటరమణ, మోడల్ స్కూల్ డిప్యూటి డైరెక్టరుగా ఉన్న కె సామేల్‌గా కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారిగా నియమించారు. అలాగే అన్నమయ్య జిల్లా డిఈఓగా ఉన్న ఏ రాఘవరెడ్డిని రాయలసీమ జోన్ కడప ఆర్జేడిగా పదోన్నతి కల్పించారు. ఈ నియామకాలన్ని హైకోర్టు తీర్పుకు లోబడి ఉంటాయని ఈఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని ప్రవీణ్‌ప్రకాష్ ఆదేశించారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తిచేయండి

**- జిల్లా కలెక్టరు**



**కర్నూలు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్తః**
పెండింగ్‌లో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలను త్వరితగతిన పూర్తిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.జి.సృజన నోడల్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరు క్యాంపు కార్యాలయంలో పోలింగ్ కేంద్రాలకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై నోడల్ అధికారులతో కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈసందర ్బంగా కలెక్టరు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఖచ్చితంగా ర్యాంపు, పోలింగ్ జరిగే గదిలో లైటింగ్, ఎలక్ట్రిషన్ వైరింగ్, టాయిలెట్ విత్ రన్నింగ్ వాటర్ ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో....

2లో

## రోడ్డున పడ్డాం ఆదుకోండి



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 7, ప్రభాతవార్తః**
అక్షర జ్ఞానం లేని నిరుపేదల నివాస ప్రాంతాలను ప్రభుత్వ యంత్రాంగం కూల్చివేసి రోడ్డున పడ్డ వారిని ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ఉందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర తెలిపారు. బుధవారం కర్నూలు నగరంలోని బుధవారపేటకు చెందిన నిరక్షరాస్యులైన నీలి షికారు గృహాలను రోడ్డు వెడెల్పుకారణంతో కూల్చడంతో రోడ్డునపడ్డ నీలి షికారులకు తక్షణమే గృహసముదాయాలు ఏర్పాటు చేయాలని వారికి అండగా నిలిచి మున్సిపల్ కార్యాలయం ఎదుట అందోళన చేశారు. ఈసందర ్బంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ కర్నూలు నగరంలోని బంగారుపేటలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న నీలిషికారుల జీవనవిధానం అస్తవ్యస్తంగా తయారయ్యే రోడ్డుపడ్డారని తక్షణమే వారికి ఇల్లు మంజూరు చేయాలని కోరారు. అక్షరజ్ఞానం లేని నీలిషికారులకు ఇళ్లు కేటాయించకపోతే బిజెపి పెద్దఎత్తున నిరాహారదీక్షలు, అందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీనాయుడు, మైనార్టీ జిల్లా నాయకుడు పిఎన్‌వి ఖాన్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాములు యాదవ్, అధికార ప్రతినిధి రామాంజనేయులు, మహేష్‌నాయుడు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆశా కార్యకర్తల జీవితం చిన్న బిన్నం...!



**ఆత్మకూరు ఫిబ్రవరి7,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆరోగ్యశాఖలో విధులు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తల జీవితాలు చిన్న బిన్నంగా మారాయని చెప్పవచ్చు. అధికారంలోకి వస్తే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను, రెగ్యులర్ చేస్తూ ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో భద్రత కల్పించి అన్ని మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా ఆశా కార్యకర్తలకు అండగా ఉంటానని ఇచ్చిన ప్రభుత్వ హామీలు కేవలం కాగితాలకే పరిమితమైయ్యాయని చెప్పవచ్చు. ఏ ప్రభుత్వం వచ్చిన ఆశా కార్యకర్తలపై చిన్న చూపు చూడడం మారడం లేదు. 24గంటలు వైద్యసేవలు అందిస్తూ గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు గర్బిణీ మహిళలకు 9 మాసాల పాటు గర్బవతులను కంటికి రెప్పాల కాపాడుకుంటూ ప్రభుత్వ వైద్యులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తల స్థితిగతులు సమాజంలో పెరుగుతున్న నిత్యావసర ధరలతో చాలిచాలని వేతనాలతో పాటు, పలు సమస్యలను నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆశా కార్యకర్తల ధర్నా దద్దరిలనుంది. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గంలో ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తల సేవలు జీవితాలపై ప్రత్యేక కథనం.. రూ.3,500ల నుంచి ఆశతో పని చేస్తున్న ఆశా కార్యకర్తలు నేటికి వారి తలరాతలు మారడం లేదని చెప్పవచ్చు. సమాజంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం చేస్తూ భద్రత లేని ఉద్యోగాలతో ఏ క్షణం ఏమి జరుగుతాదో అర్థం కానీ పరిస్థితి అర్ధరాత్రి గర్బవతి మహిళను గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ సిహెచ్‌సి వైద్యశాలకు తీసుకోని రావాలంటే కనీస సౌకర్యాలు కూడా కనిపించడం లేదు. ఆశా కార్యకర్తల్లో ఉన్నత చదువులు చదువుకున్న వారికి జిల్లా ఆరోగ్యశాఖ ద్వారా సెకండ్ ఏఎంలుగా పదోన్నతులు అందించాలని గతంలో జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి అధికారుల వరకు తెలియజేశారు. రిటైర్‌మెంట్ బెనిపిట్స్, పిఎఫ్, ఈ ఎస్ఐ, కనీస వేతనం రూ.26వేలు ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఆశా కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. ప్రజా ఆరోగ్యాలను కాపాడుతూ ప్రజలకు ఎప్పటికప్పుడు ఉన్నత వైద్య అధికారులకు సమాచారం అందిస్తూ వైద్య అధికారులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలకు కనీస వేతనం చెల్లింపు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేయడం సరైంది కాదని పలు ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి.

**ఆశా కార్యకర్తల సమస్యలు తీరేనా...** వైద్య ఆరోగ్య శాఖలో ఆశా కార్యకర్తలు చేస్తున్న తమ సమస్యల పరిష్కారం తీరేనా ప్రభుత్వం స్పందించి ఏ శాఖకు ఇవ్వని ప్రాధాన్యత ఆరోగ్య శాఖకు ఇవ్వాల్సిందేనని ఒక వైపు ప్రజా సంఘాల నేతలు చెబుతున్నప్పటికి మరో వైపు ప్రభుత్వం కనీసం వీరి సమస్యలు పరిష్కరించే విదంగా నైన ముందుకు వస్తుందా లేదా అనే విషయం తెలియాల్సి ఉంది. శ్రీశైలం నియోజకవర్గంలో దాదాపుగా 280మంది ఆశా కార్యకర్తలు విధులకు హాజరవుతున్నారు. ఆత్మకూరు మండలంలో కొట్టాలచెరువు ప్రాథామిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 8మంది, బైర్లూటి ఆరోగ్య కేంద్రం పరిధిలో 18, అర్బన్ హెల్త్ కేంద్రం పరిధిలో 36మందితో పాటు ఆశా కార్యకర్తలు ప్రజలకు గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. వీరి సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట నేరవేరస్తారా లేదా అనేది వేచి చూద్దాం.

## రాజకీయం వ్యాపారము కాకూడదు-సేవ కావాలి

**నంద్యాల, పిబ్రవరి 7,ప్రభాతవార్తప్రతినిధి :** రాజీయం ఒక వ్యాపారములాగా కాకూడదని సేవగా ఉండాలని కాంగ్రెస్ పార్టి నంద్యాల కాంగ్రెస్ పార్టిసీనియర్ నాయకులు గోల్ల రాజేంద్ర పసాదు అన్నారు. బుదవారము అయన తన నివాసములో విలేకర్లతో ముచ్చటించారు ఈసం దర్బముగా అయయ మాట్లాడు ప్రస్తుతము రాజకీయాలు చాలా చీప్‌గా మారాయన్నారు. రాజకీయాల్లో చెత్తచెదారము చాల ఖపేరుకు పోయిందని అన్నారు.అలాగే డ్రైనేజి వ్యవస్థగా తయారైందన్నారు. ఇంత పెద్ద పాలనా యంత్రాంగము ఉన్నా నంద్యాలపట్టణంలో దోమలు విపరీతముగా పెరిగి పోతున్నాయని చెప్పారు. ఒక్కప్పుడు కుక్కలు పందుల బెడద అని చెప్పుకునే వాళ్లం ఇపుడు దోమల గురించి చర్చించుకోవల్సిన పరిస్థితి రావడము అశ్చర్యాన్ని కలిగిస్తుంది.తాను త్వరలో కాంగ్రెస్ పార్టిలో క్రియాశీలకంగా పని చేయనున్నట్లు ప్రకటించారు. 1998 నుండి కాంగ్రెస్ పార్టిలో ఉన్నానని అనేక సేవాకార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. వైసిపి,తెలుగు దేశం పార్టిల నాయకులు టికెట్ల పైనున్న శ్రద్ద,మమకారము పట్టణంలోఉన్న సమస్యలపై లేదన్నారు.కాంగ్రెస్ అదిష్టానము నంద్యాల అసెంబ్లీ సీటు తనకు కేటాయిస్తే పోటీ చేయడానికి సిద్దంగా ఉన్నానని చెప్పారు. రాజకీయాలు అంటే వ్యాపారముకాకూడదని ప్రజలకు సేవ చేయాలన్నారు.కరోనా సమయంలో ఏ రాజకీయ నాయకుడు చేయని విదముగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేశానని గుంటూరు, నెల్లూరు.విజయవాడ, అత్మకూరు చెంచు గూడెల్లోనూ సేవా కార్యక్రమాలు చేపట్టడముతో పాటు ప్రజలకు అందుబాటులో ఉన్నానన్నారు. త్వరలోనే పట్టణంలోని చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు రజికులకు ఇస్త్రీ పట్టెలు పంపినీ చేయనున్నట్లు గోల్ల రాజేంద్రప్రసాదు చెప్పారు. కాంగ్రెస్ పార్టిఅయితేనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వగలుగుతుందని అలాగే జాతీయ కాంగ్రెస్ పార్టి అయితేనే దేశంలో మతతత్వం లౌకికతత్వం వెల్లి విరుస్తోందని తన అశాబావాన్ని వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో నిరుద్యోగ యువత కళ్లు తెరవాలి

-టిడిపి అధికారంలోకి రాగానే 25 లక్షల ఉద్యోగాలు

-మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్తః** రాష్ట్ర అభివృద్ధిలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్న యువత నేడు గమ్యం లేని ప్రయాణం చేస్తున్నారని మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ, ఆమె సోదరుడు భూమా జగత్‌విఖ్యాత రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం భూమా నివాస కార్యాలయంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు లేక మద్యం దుకాణాల్లో పనిచేసే అగత్యం పట్టిందన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో గత ఐదు సంవత్సరాలుగా జాబ్ క్యాలెండర్ ఇచ్చిన పాపాన పోలేదన్నారు. నిరుద్యోగ సమస్యతో బాధపడుతూ రాష్ట్రంలో 2500 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని విమర్శించారు. ప్రతిఒక్కరు అలోచించాల్సిన అవసరం అసన్నమయిందని యువత భవిష్యత్తు కోసం మంచి నిర్ణయాలు తీసుకొని మంచి పాలకున్ని ఎంచుకోవడమే దీనికి సరైన మార్గమన్నారు. 18 సంవత్సరాల నుండి 25 సంవత్సరాలు నిండిన యువత ఈఎన్నికల్లో ఓటు వేయబోతున్నారని కొత్తగా ఓటుహక్కు వచ్చిన యువత అలోచించి ఓటు వేయాలని సూచించారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ నిరుద్యోగులు పడుతున్న బాధలను గమనించారని టిడిపి అధికారంలోకి రాగానే 25 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని లోకేష్ హామి ఇచ్చారన్నారు. నిరుద్యోగ భృతి నెలకు రూ.3 వేల చొప్పున చెల్లించడం జరుగుతుందన్నారు. అలాగే గురువారం ఆళ్లగడ్డలోని డా.రామలింగారెడ్డి కళ్యాణ మండపంలో మై ఫస్ట్ ఓటు టు సిబిఎన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 18 నుండి 25 సంవత్సరాలు నిండి కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువత తప్పక హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి చాంద్‌బాషా, చల్లా నాగరాజు, రమీజా బీ, నూర్జహాన్, హరి, సుబ్బయ్య, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తిచేయండి

**(మొదటి పేజీ తరువాయి ) :** సిసి కెమెరా విత్ వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇందుకోసం పాయింట్ ఏర్పాటు చేయాలని కలెక్టరు అదేశించారు. ప్రతి పోలింగ్‌కేంద్రంలో ఈ ఏర్పాట్లు ఉన్నాయో లేదో పరిశీలించాలన్నారు. ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బంది ముఖ్యంగా మహిళా ఉద్యోగులు కూడ పోలింగ్ ముందురోజు అక్కడే నిద్రచేసి పోలింగ్ రోజుకు సిద్ధం అవ్వాల్సి ఉంటుందని, 1, 2 లేదా 3 పోలింగ్ కేంద్రాలు ఉన్నచోట కనీసం రెండు టాయిలెట్స్ ఉండేవిధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. సమగ్రశిక్షా అభియాన్ 487 పోలింగ్ కేంద్రాలకి మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉండగా ఇంకా 1 పెండింగ్ ఉందని ఏపీఈడబ్ల్యుఐడిసి 283 పోలింగ్ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించాల్సి ఉండగా ఇంకా రెండు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కర్నూలు మున్సిపాలిటిలో 442 పోలింగ్ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించాల్సి ఉండగా ఇంకా 14 ర్యాంప్‌లు, 14 టాయిలెట్స్ విత్ రన్నింగ్ వాటర్ పెండింగ్‌లో ఉన్నాయని త్వరగా పూర్తిచేయాలన్నారు. ఎమ్మిగనూరు మున్సిపాలిటికి 82 పోలింగ్ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించామని అధికారులు కలెక్టరుకు వివరించారు. పంచాయితీరాజ్‌కు సంబంధించి 212 పోలింగ్ కేంద్రాలకు మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉండగా ఇంకా 3 ర్యాంప్‌లు, 3 టాయిలెట్స్ విత్ రన్నింగ్ వాటర్, 42 పోలింగ్ కేంద్రాల్లో బాత్రూం డోర్లు చేయించాల్సిన పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సోమవారం నాటికి పనుల్లో పురోగతి తీసుకురావాలని ఈనెల 14 నాటికి పనులు మొత్తం పూర్తిచేయాలని పంచాయితీరాజ్ ఎస్ఈని కలెక్టరు అదేశించారు. ఆర్‌డబ్ల్యుఎస్‌కి సంబంధించి 420 పోలింగ్ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించాల్సి ఉండగా 416 పూర్తిచేశారని మిగిలిన 4 త్వరితగతిన పూర్తిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈని కలెక్టరు అదేశించారు. వివిధ శాఖలకు సంబంధించి ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో సివిల్‌పనులు చేయలేక వుడెన్ ర్యాంపు, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేస్తున్నారని వాటికి సంబంధించి పోలింగ్‌కి 24 గంటల ముందు వీటిని ఏర్పాటు చేస్తామని సర్టిఫికెట్ ఇవ్వాలని సంబంధిత అధికారులను కలెక్టరు అదేశించారు. కార్యక్రమంలో డిఆర్వో మధుసూదన్‌రావు, పంచాయితీరాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, ఆర్‌డబ్ల్యుఎస్ఈ నాగేశ్వర్‌రావు, ఏపీఈడబ్ల్యుఐడిసి ఈఈ లక్ష్మీనారాయణ, సర్వశిక్షా అభియాన్ ఏపిసి విజయజ్యోతి, కర్నూలు, గూడూరు, ఆదోని మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీ చింతలాముని, నల్లారెడ్డి స్వాముల 34వ ఆరాధన

**ఆస్పరి,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో నేటి నుండి శ్రీ చింతలాముని,నల్లారెడ్డి స్వాముల 34వ ఆరాధన మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పార్వతి,సర్పంచ్ శంకరమ్మ,గ్రామపెద్దలు తెలిపారు. నేడు ఉదయం 8.15గంటల నుండి గణపతి పూజ,పుణ్యవచనం,కంకణాధారణ,బృతివకరణం,కలశస్థాపన తదితర పూజా కార్యక్రమాలు,మద్యాహ్నం గణపతి హోమం,12గంటలకు మహ మంగళారతి,తీర్థప్రసాదాలు, సాయంత్రం 5గంటలకు మహాసుదర్శన హోమం, విగ్రహ ప్రతిష్టాపన జలధివాసం,ప్రదోష పూజ,రాత్రి 8గంటలకు మహామంగళారతి,తదితర పూజలు,9న శుక్రవారం పుష్ప బహుళ అమావాస్య పురస్క రించుకుని 10.30గంటలకు మహారుద్రహోమం,12గంటలకు మహానైవేద్యం,మహామంగళారతి, తీర్థప్రసాదాలు,5గంటల నుండి మాన్య సూప్త హోమం,సర్ప సూప్త హోమం,ప్రతిష్టాంగ హోమం,8గంటలకు మహామంగళారతి,మహ నానావు పూజలు,రాత్రి 10గంటలకు గీతోపన్యాసాలు,10న శనివారం స్వస్తిశ్రీ శుభకృతనామ సంవత్సరం మాఘశుద్ద పాడ్యమి ఉదయం 6గంటల నుండి విగ్రహాలకు పంచామృతాభిషేకం,8గంటల నుండి ప్రాత:కాల పూజ,9.30గంటల నుండి నవగ్రహ వాస్తు,మృత్యుంజయ హోమం,11గంటల నుండి అష్ట దికల్పక బలి,కూష్మాండబలి,12.05గంటల నుండి మంత్ర విగ్రహ ప్రతిష్ట,12.30కు మహామంగళారతి,తీర్థప్రసాదాలు అందచేస్తారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. రాత్రికి భజన పోటీల కార్యక్రమం నిర్వహిస్తారు.

## వ్యక్తి దాడి కేసులో నలుగురికి జైలు శిక్ష,జరిమానా

**దేవనకొండ,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామానికి చెందిన సూర్యనారాయణ అనే వ్యక్తిపై ఫించన్ల గొడవ విషయంలో అదే గ్రామానికి చెందిన ఆరుమంది వ్యక్తులు తనపై దాడి చేశారని 8-10-2014న స్థానిక దేవనకొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా క్రైం.నం 182/2014 కేసు ఫైల్ అయ్యింది. బుధవారం పత్తికొండ మేజిస్ట్రేట్ పూర్తి సమగ్ర విచారణ చేపట్టి ముద్దాయిలైన బాటమీదరాజు,బాటమీద చిన్న వెంకప్ప,కోలంట్ల తిమ్మప్ప,బెల్లందొడ్డి చిన్న హనుమంతు నలుగురికి ఒక్కొక్కరికి ఐదేళ్ల జైలుశిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.18వేలు చొప్పున జరిమానా పత్తికొండ కోర్టు జరిమాన విధించింది.

## మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడికి సీటు రావాలని ప్రార్థనలు

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి07, ప్రభాతవార్త;** ఈనెల 4, 5వ తేదీల్లో తమిళనాడులోని నాగపట్నం సముద్రపు ఒడ్డున వెలిసిన వేలంగిని మాత, మేరీ మాత, ప్రభువైన యేసుక్రీస్తు దేవుళ్లకు సందర్శించి ప్రార్థనలు చేసి దర్శించినట్లు 5వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి ఎస్.అమర్ ప్రకాష , టీడీపీ నాయకులు, 8వ వార్డు నారాయణ, మొలగవల్లి టీడీపీ సర్పంచ్ సహోదరుడు జగదీష్‌ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు బుధవారం వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడికి అసెంబ్లీ సీటు రావాలని, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈసారి అధికారంలోకి రావాలని చర్చిల్లో ప్రార్థనలు చేసినట్లు చెప్పారు.

## అవినీతికి పాల్పడిన డా.ఎన్ రంగారెడ్డిపై చర్యలు తీసుకోండి

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 7, ప్రభాతవార్తః** కర్నూలు నగరం బి క్యాంపులో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2018-19 సంవత్సరంలో ఎఫ్ఏసి ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టినటువంటి డా.ఎన్ రంగారెడ్డి కళాశాల అకౌంట్‌లో నుంచి అక్యూములెటేడ్ అయినటువంటి కోట్ల రూపాయల కళాశాల నిధులను నిబంధనలు పాటించకుండా దుర్వినియోగం చేశారని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న పేర్కొన్నారు. కళాశాల సెల్ఫ్‌ఫండింగ్ అకౌంట్ నుండి రూ.2 కోట్లు కమిషనర్ అఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ వారి అనుమతి లేకుండా విచ్చలవిడగా స్వాహాచేశారని అందులో కళాశాల విద్యార్థుల స్కాలర్‌షిప్ అకౌంట్ నుండి రూ.25 లక్షలు నిబంధనలకు విరుద్ధంగా సొంత అకౌంట్‌లోకి ట్రాన్స్ ఫర్ చేసుకున్నారని పేర్కొన్నారు. అక్యుములెటేడ్ అనుమతి లేకుండా కంప్యూటర్లను అధిక ధరలకు కొని రూ.27 లక్షలకు పైగా ఖర్చుచేశాని పేర్కొన్నారు. ఇలా కళాశాల ధనాన్ని, విద్యార్థుల ధనాన్ని స్వాహాచేసి ఈరోజు రిటైర్మెంట్‌లో ఉన్నారని సంవత్సరాల పాటు ఎంక్వైర్వీతో కాలయాపన చేయడం సిగ్గుచేటన్నారు. తక్షణమే వీటిమీద చర్యల చేపట్టి కళాశాల అభివృద్ధికి, విద్యార్థుల చదువులకు పెద్దపీట వేయాలని విచారణకు వచ్చిన అధికారి డా.జ్ఞానేశ్వర్‌కు అఖీల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి అధ్వర్యంలో మెమోరాండంతో పాటు విచారణ అధికారులు ఇచ్చినటువంటి జీఓ కాపీలను విచారణ అధికారికి అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి ఏ అశోక్, నగర నాయకులు రవి, రాజశేఖర్, హరి, శివరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలి

**ఆస్పరి,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం అందిస్తున్న నిధులను గ్రామ పంచాయతీలకు అందించకుండ వైసిపి ప్రభుత్వం వాడుకుని పంచాయతీలను చిన్నచూపు చూస్తుందని తెదేపా ఎంపిటిసిలు తంగరడోన నరసప్ప,హలిగేర రహంతుల్లా,తొగలగల్లు సర్పంచ్ అంజినయ్యలు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక బస్టాండ్ వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. నిరాహార దీక్షలో కూర్చున్న వారికి వివిధ గ్రామాల సర్పంచ్‌లు,నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అత్యంత వెనుక బడిన ప్రాంతం ఆస్పరి మండలంలోని 33 గ్రామాలున్నాయన్నారు. ఈ ఆస్పరి మండలానికి పత్తికొండ మండలం పందికోన జలాశయం నుంచి తాగు,సాగునీరందించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల కోసమే నిరాహార దీక్ష చేస్తున్నామన్నారు. అలాగే మండలంలో పాడైపోయిన లింకురోడ్లకు నిధులు మంజూరు చేసి రోడ్డు వేయాలన్నారు. గ్రామాల్లో ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా ప్రతి కూలీకి పని కల్పించాలన్నారు. వలసలు వెళ్లకుండ గ్రామాల్లో పని కల్పించి సరైన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం స్వాహా చేయకుండ తక్షణమే విడుదల చేయాలన్నారు. వైసిపి హయాంలో గ్రామాల అభివృద్ధి శూన్య మన్నారు. ఈ దీక్షలో మాజీ ఎంపిపి వెంకటేష్,మాజీ ఎంపిటిసి రామచంద్రారెడ్డి,టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి ముత్యాలరెడ్డి,మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ సంజన్న,రాఘవరెడ్డి,ఈశ్వర్,రంగస్వామి తదితరలున్నారు.

## నులిపురుగుల నివారణకు ప్రతిఒక్కరు కృషి చేయాలి

**తుగ్గలి,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త :** నులిపురుగుల నివారణకు ప్రతిఒక్కరు తప్పనిసరిగా కృషి చేయాలని వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని ఎంఈఓ కార్యాలయం నందు జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్బంగా పోస్టర్లను ఎంపిడిఓ విజయలక్ష్మి,ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అలాగే పాఠశాలల ఉపాధ్యాయులకు నులిపురుగుల టాబ్లెట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్బంగా డాక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులు తమ ఆరోగ్యంపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏడాది వయసు నుంచి 19సం॥లు నిండిన ప్రతిఒక్కరు నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. 9న విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎవరైనా పాఠశాలకు రాని విద్యార్థులకు ఈ నెల 16న నులిపురుగుల మాత్రలను అందించడం జరుగుతుందని వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో వాల్మీకి న్యాయవాదులకు సముచిత స్థానం కల్పించాలి

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి07, ప్రభాతవార్త;** ఆంధ్రప్రదేశ్ వాల్మీకి న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో న్యాయవాదుల ఆత్మీయ సమావేశం బుధవారం ఆదోని పట్టణంలో ఉమ్మడి కర్నూలు జిల్లా ఉమ్మడి వాల్మీకి న్యాయవాదుల ఆత్మీయ సమావేశం జరిగింది. జిల్లాలోని వాల్మీకి జనాభా ప్రాతిపదిక ఆధారంగా వాల్మీకులను అన్ని రాజకీయ పార్టీలు వాల్మీకులకు 8 ఎమ్మెల్యే, ఒక ఎంపీ సీటు వాల్మీకి స్థానిక నాయకులకు కేటాయించి, వాల్మీకుల ఉన్నతికి తోడ్పాటు నందించాలని వాల్మీకి న్యాయవాదుల సంఘం నాయకుడు నాగభూషణంనాయుడు డిమాండ్ చేశారు. వాల్మీకులను రాజకీయ హోదా కల్పించాలంటే అన్ని రాజకీయ పార్టీలు వాల్మీకులను రాబోయే ఎన్నికల్లో అత్యధిక సీట్లు కేటా యించి, వాల్మీకులను రాజకీయ ఎదుగుదలకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో కర్నూలు, డోన్, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆలూరు, ఆదోని బార్ అసోసియేషన్‌కు సంబంధించి వాల్మీకి న్యాయవాదులు గోపాలకృష్ణుడు, పద్మజానాయుడు, భాస్కర్‌నాయుడు, ఆనంద్, అర్జున్, వీరేష్, వెంకటేష్‌తో పాటు మరో 30 మంది న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో అన్ని తప్పులు

**ఆస్పరి,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాల్లో ఓటరు జాబితాలో తప్పు తడకలు ఉన్నాయని టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి ముత్యాలరెడ్డి,మాజీ ఎంపిపి వెంకటేశ్వర్లు.నాయకులు రాఘవరెడ్డి,నాగేందర్‌రెడ్డి,నాగేంద్రలు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని శంకరబండ గ్రామంలో ఓటరు జాబితాలో అధిక సంఖ్యలో మృతిచెందిన ఊరువిడిచి వెళ్లిన,వెళ్లిపోయిన మహిళా ఓట్లు అధిక సంఖ్యలో అలాగే ఉన్నాయని తహశీల్దార్ ఈరమ్మకు విన్నవించారు. ఆయా గ్రామాల్లోని బిఎల్ఓలు ఓటరు జాబితా సక్రమంగా చేయడం లేదని ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా మృతిచెందిన,పెళ్లి తిరిగి అత్తవారింటికి వెళ్లిన వారి పేర్లు సైతం ఓటరు జాబితాలో అలానే ఉన్నాయని ఫిర్యాదు చేశారు. ఇదే పరిస్థితి అన్నిగ్రామాల్లోని ఓటరు జాబితాలో ఉందనా న్నరు. అధికారులు స్పందించి ఓటరు జాబితాలోని తప్పులను సవరించాలన్నారు. వీటిపై విచారణ చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూరి తదితరులున్నారు.

## నెల చివరి వరకు ఆన్‌లైన్‌లో ఓటర్ల నమోదు

**గోనెగండ్ల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** ఈనెల చివరి వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ పార్వతి తెలిపారు.బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎంపీడీవో సమావేశం భవనం నందు బీఎల్‌వోలు,వీఆర్వోలు,పంచాయతీ కార్యదర్శులుతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ పార్వతి మాట్లాడుతూ ఈ నెల చివరి వరకు ఫామ్6,ఫామ్ 7,ఫామ్ 8లను ధరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.కొత్త ఓటరు నమోదు,మార్పు చేర్పులు,మృతి చెందిన ఇతరత్ర తొలగించడం,తరతర అంశాలను సరిచేసుకొవచ్చునన్నారు.ఈ ధరఖాస్తులు కేవలం ఆన్‌లైన్ మాత్రమే చేసుకోవాలని కోరారు.అలాగే పోలింగ్ బూతులను బీఎల్‌వోలు,పరిశీలించాలని ఎమైన అనుమానం కాని సమస్యలు గాని ఉంటే మ ఆ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీఆర్ఏఈ శివశంకర్,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసరెడ్డి,ఈవోపీఆర్‌డీ నాగేష్,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండు నేరవేర్చండి

**కోవెలకుంట్ల,పిబ్రవరి 7,ప్రభాతవార్త :** ఉద్యోగ ఉపాధ్యాఉలు న్యాయమైన డిమాండులను వెంటనే నేరవేర్చాలని ఎపి యన్‌జిఓ కోవెలకుంట్ల శాఖ సంఘం అద్యక్షులు మునిస్వామి కోరారు. బుద వారము స్థానిక సంఘం కారా య్యయంలో సమావేషము నిర్వహించారు. ఈసంద ర్బముగా అయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెల్లో బాగమైన 12వ పిఆర్‌సిసంఘములో చర్చలు జరిపి ఐఆర్ ప్రకటన చేయాలన్నారు. లాగే డిఎ సరెండరులీవ్, జిపియఫ్, బకాయిలను ఎపిజియల్ఐ క్లైయిమ్స్ మెడికల్ బిల్లు వెంటనే చెల్లించాలని కోరారు.

## టీడీపీ డోన్ కోట.. కోట్లకే.. నా..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** టెన్షన్ పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏది ఏమైనా కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డికే సీటు దక్కుతుందని కోట్ల,కెఇ వర్గీయులు బలంగా ప్రచారం చేస్తుంటే ధర్మవరం సుబ్బారెడ్డికే టిక్కెట్ దక్కుతుందని స్వయనా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడే ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారని అలాగే తమ నాయకుడికి మద్దతుగా ఉన్న కీలకనేత టిక్కెట్‌ను ఖరారు చేయిస్తాడని ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఏది ఏమైనా రాష్ట్రంలో బలమైన రాజకీయ కుటుంబాలుగా పేరొందిన కోట్ల,కెఇ కుటుంబాల పంతం నెగ్గుతుందా లేదా నేనే కీలకమని చెప్పుకుంటున్న ఇటీవల రాజకీయంగా ఎదిగిన ఆ నేత పంతం నెగ్గుతుందా అన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపెడుతోంది.

## గడ్డివాము దగ్ధం

**చాగలమర్రి,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో ప్రమాదవశాత్తూ సంభవించిన అగ్నిప్రమాదంలో శీలం చెంచుశేఖర్ అనే రైతుకు చెందిన గడ్డివాము దగ్ధమైంది.ఈ ప్రమాదంలో సుమారు రూ.50వేలు నష్టం సంభవించిందని బాధితుడు తెలిపారు.రైతు శేఖర్ 200మోపుల వరి గడ్డితో ఇటీవలే వామును ఏర్పాటు చేసుకున్నారు.ప్రమాదవశాత్తూ బుధవారం మధ్యాహ్నం గడ్డివాము వద్ద మంటలు చెలరేగడంతో అక్కడే ఉన్న కొందరు గ్రామస్తులను కుళాయి నీళ్లతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు.మంటలు అదుపు కాకపోవడంతో ఆళ్లగడ్డ అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు.అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

## ఉల్లి దిగుబడి మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

– రైతులను ఆదుకోవాలి – ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు

**బేతంచెర్ల,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉల్లి దిగుబడి మొత్తాన్ని ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలుచేసి రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు డిమాండ్ చేశారు.బుధవారం మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం ఉల్లి రైతుల వద్దకు వెళ్లి ఆయన మాట్లాడారు.ఎకరాకు కూలీలు,పురుగు మందులు,విత్తన ఖర్చు,కౌలుతో కలిపి లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని ప్రస్తుతం వంద క్వింటాళ్ల దిగుబడి వచ్చినా మార్కెట్ ధర మాత్రం క్వింటాళ్లకు రూ.800 నుండి రూ.900ల మాత్రమే ఉందని దీంతో ఎకరాకు రూ.10వేలు పెట్టిన పెట్టుబడిలోనే నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు.కనీసం ఆ కుటుంబాలు సాగులో చేసిన పనికి కూలీ కూడా మిగలకపోగా నష్టం వాటిల్లుతుందని వాపోయారు.ఇలా అన్ని చోట్ల ఉల్లి రైతులు తీవ్ర నష్టాల ఊబిలోకి కూరుకుపోయే ప్రమాదం ఉందని వెంటనే ప్రభుత్వం మద్దతు ధరతో ఉల్లి దిగుబడినంతటిని కొనుగోలుచేసి రైతులను ఆదుకోవాలని ఆయనతోపాటు సంఘం కార్యదర్శి రాంమోహన్,నాగయ్య,రైతులు కృష్ణన్న,రాంబాబులు డిమాండ్ చేశారు.

## నేడు కేవీకేలో కిసాన్ మేళా

**బనగానపల్లెరూరల్,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లె రహదారిలో గల కృషివిజ్ఞాన కేంద్రంలో గురువారం కిసాన్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కేవీకే సీనియర్ శాస్త్రవేత్త,హెడ్ ధనలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ మేరకు ఆమె మాట్లాడుతూ గురువారం ఉదయం 11గంటలకు కిసాన్ మేళా ప్రారంభమవుతుందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి,జిల్లా జాయింట్ కలెక్టర్,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పాల్గొంటారన్నారు.అలాగే వ్యవసాయ ఆధీకృత డీలర్లు,అగ్రికల్చర్ విద్యార్థులతోపాటు పెద్దఎత్తున రైతులు పాల్గొనాలని ఆమె కోరారు.

## స్ట్రాంగ్ రూంను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి

**మంత్రాలయం,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుతండడంతో మంత్రాలయం అధికారులు ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.జిల్లాఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం మంత్రాయలంలోని పరిమళ పాఠశాలలోని స్ట్రాంగ్ రూంను రిటర్నింగ్ అధికారి మురళి,తహశిల్దార్ శ్రీధర్ మూర్తి,ఎస్ఐ వేణుగోపాల్‌రాజు,సర్వేయర్ వాహిద్ పరిశీలించారు.ఇందుకు కావాలిస్న భద్రత,ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చించారు.ప్రతి అధికారి అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని ఆర్ఓ కోరారు.వీరివెంట విఆర్ఓ భీమన్నగౌడు తదితరులు ఉన్నారు.

## జ్వాలవీరభద్రస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి07,ప్రభాతవార్త :** లోకకల్యాణం కోసం దేవస్థానం బుదువారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి(జ్వాలవీరభద్రస్వామివారికి)విశేష పూజలు నిర్వహించడం జరిగింది.ఆలయప్రాంగణంలోని మల్లికార్జుస్వామివారికి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి ఆఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది.కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అబిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజను నిర్వహించబడింది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ,ఫలు రకాల ఫలోదాకాలతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్దజలంతోనూ విశేష అభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## ఘనంగా రమాభాయ్ జయంతి వేడుకలు

**హొళగుంద, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో భారతరత్న డాక్టర్ బాబసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద తల్లి రమాభాయ్ జయంతి వేడుకలు బుధవారం దళిత నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా రమాభాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు హనుమంతు(జార్జ్),ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేష్,హెచ్ మల్లయ్య,సినిమా మంగన్న,బసప్ప,కోగిలతోట హనుమంతు, మహదేవప్ప,బుడగజంగాల రామాంజి,గోవిందు,రామచంద్రమూర్తి,ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి07,ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి సంకటహరతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.కాగా సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ,ఫలుఫలోదాకాలతోనూ,హరిద్రోదకం,శుద్దజలంతో అభిషేకం నిర్వహించబడింది.తరువాత స్వామివారికి విశేషపుష్పర్చన,నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం,మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

## ప్రభుత్వ హాస్పటల్ తరహాలో.. ప్రవేట్ హాస్పటల సేవలు

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గోవిందరాజులు

**ఆత్మకూరు ఫిబ్రవరి7,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆస్పటల్స్ తరహాలో ప్రవేట్, కార్పోరేట్ హస్పటల్‌లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విదంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యాధికారులు పని చేయాలని శివకామినేని సీఈఓ సుజిత్‌కుమార్, ఎస్‌వి చంద్రశేఖర్, రాఘవేంద్రలు అన్నారు. ఆత్మకూరు పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధులుగా హాజరైయ్యారు. ముందుగా ఇండియన్ మెడికల్ ఆత్మకూరు డివిజన్ సీనియర్ వైద్యులు, మెడికల్ ప్రోపిసర్, అసోసియేషన్ అధ్యక్షులు గోవిందరాజులు, ఉపాధ్యాక్షులు శ్రీకాంత్, ట్రెజరర్ వంశీధర్‌సింగ్‌లు చక్రం హోటల్ సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ అత్యవసర వేళలో ప్రాణాలు కాపాడుకునేందుకు గుండెకు సంబందించిన శస్త్ర చికిత్సపై సమావేశం నిర్వహిండం జరిగిందని తెలిపారు. వైద్య రంగంలో ఆదునిక టెక్నాలాజిలో గ్యాస్టో సమస్యల చికిత్సలు గుండె సమస్యలపై ప్రత్యేక పరిశోధన చికిత్సలు అందించడం జరుగుతుందని వివరించారు. ఆత్మకూరు ప్రాంతంలో అధికంగా ఎంతో మంది గ్యాస్ట్రాలాజి, గుండె శస్త్ర చికిత్సకు సరైన సమయంలో వైద్యం లేక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి మనిషి ప్రాణాలను కాపాడే విదంగా ప్రభుత్వ, ప్రవేట్ వైద్యులు ఒక నిబద్దతతో పనిచేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వైద్యులు డాక్టర్ రాయుడు, డాక్టర్ పవన్‌కుమార్, నాగమహేశ్వరి, ప్రముఖ సీనియర్ వైద్యులు నాగన్న, వివిద అసుపత్రుల వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 12వ నూతన పీఆర్సీని మంజూరు చేయాలి - జేపసీ ఆధ్వర్యంలో ధర్నా

**పత్తికొండ,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయ,ఆర్టీసీ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులకు 12వ నూతన పీఆర్సీని మంజూరు చేయాలనిజేఏసీ నాయకులు సాయిబాబా,సి.ఎం.డి.హుస్సేన్,శంకర్,వెంకటరమణ,సుదర్శన్,రాజశేఖర్‌రెడ్డిలు అన్నారు.బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు గత నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న రూ.18వేలకోట్లను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.12వ నూతన పీఆర్సీని మంజూరు చేయకపోతే ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు.కొత్త ఐఆర్ ప్రకటించారని,ఏపీజీఎల్ఐసీ బిల్లులను విడుదల చేయలేదన్నారు.డీఏ అరియర్స్ బకాయిల విషయంలో కూడా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద చూపలేదన్నారు.ఈ ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్‌లో పెట్టిన బకాయిలు ఇవ్వకపోవడంతో ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులతో నలిగిపోతున్నరన్నారు.కుటుంబ పోషణ,పిల్లల ఫీజులు,ఆర్థిక అవసరాలతో నలిగిపోతున్నా ఉద్యోగ కుటుంబాలను ఎన్నో ఇబ్బందులు పెడుతున్నరన్నారు.ఉద్యోగ,ఉపాధ్యాయులు ఎన్నో నిరసన కార్యక్రమాలు దశలవారిగా చేపడుతున్న ప్రభుత్వానికి ఉద్యోగుల పై చిన్నచూపు చూస్తుందని వారు ఆరోపించారు.ఇలాంటి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పై సానుకూలంగా స్పందించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను బకాయిలను విడుదల చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సందీప్ కుమార్,రవికుమార్,వీరేష్,ఎర్రగుడి లక్ష్మికాంతరెడ్డి,జయరాముడు,ఇస్మాయిల్,సోమన్న,నాగేంద్ర తదదితరులు పాల్గొన్నారు.

## గంజహళ్లి గ్రామ సర్పంచ్ రూ.7లక్షల విరాళం




**గోనెగండ్ల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** గంజహళ్లి గ్రామంలో జరిగే పలు కార్యక్రమాలకు గ్రామ సర్పంచ్ రాముడు గత కొన్ని రోజులుగా రూ.7లక్షలు విరాళంగా అందజేశారు.బుధవారం గంజహళ్లి గ్రామంలోని మారెమ్మ దేవాలయంకు రూ.1లక్ష,చర్చి నిర్మాణ పనులకు రూ.50వేలు విరాళం ఇచ్చారు.అంతముందు గ్రామలో దేవాలయల దగ్గర గరుసు తోలేందుకు,బండలు పరిచేందుకు,ఎద్దల పందెలు ఏర్పాటు చేసేందుకు గాను రూ.5.50 లక్షలు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాముడు మాట్లాడుతూ గ్రామంలో దేవాలయల అభివృద్ధికి తన వంతు విరాళం ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.గ్రామాభివృద్ధికి గ్రామంలోని ఒక వర్గం అడ్డు పడుతున్నారని దీంతో గ్రామంలో దాదాపు రూ.2కోట్ల పనులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైన గ్రామాబివృద్ధికి అందరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు తిరుమలరెడ్డి,మహేశ్వరరెడ్డి,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

